SALTOC Project
Title: Āndhrasacitra vārapatrika
Imprint: Vijayawada: S. Nageswara Rao
OCLC: 6664526
Volume 71, number 39 (Jun 16, 1978)
TOC Supplied by: University of Texas Libraries

# ఆంధ్ర సచిత్ర వారపత్రిక

16-6-78
75 పైసలు



# ఆంధ్రసచిత్రవారపత్రిక

వ్యవస్థాపకులు :
దేశోద్ధారక కాశీనాథుని
నాగేశ్వరరావు పంతులుగారు
స్థాపితం : 1908

శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు :
[1938-1972]

శుక్రవారం : 16-6-'78
కాళయుక్తినామ సం. జ్యేష్ఠ శు. దశమి
సంపుటము 71 : సంచిక 39

సంపాదకుడు
శివలెంక రాధాకృష్ణ

*

పోస్టులో ఏడాది చందా రు. 41-60
ఆరు మాసాల చందా రు. 20-80
విడిప్రతి వెల 75 పైసలు
ఆంధ్రపత్రిక కార్యాలయము
గాంధీనగరం, విజయవాడ–520 003


## విషయానుక్రమణిక

అట్టమీద బొమ్మ :
నటి, నర్తకి జయశ్రీ టి.
(ఫొటో : కాంతిలాల్ ఖత్రి)


**కథలు :**

| | |
|---|---|
| అరుంధతి ... | 13 |
| అన్నయ్య సన్నిధి ... | 30 |
| వైకుంఠపాళి ... | 36 |
| శీల పరీక్ష ... | 40 |

**సీరియల్ కథలు :**

| | |
|---|---|
| కలిసిరాని కలలు (ప్రారంభం) ... | 6 |
| వర్షం కురిసిన రాత్రి ... | 19 |

**వ్యాసాలు. శీర్షికలు :**

ఉత్తరాలు–5. లోకం పోకడ–6. దర్శనం–11. వార ఫలం–18. జి.వి.జి. పేజీ–25. సినిమా–26. ఈనాటి వనితా లోకం–33. ఫాలాక్షుని డైరీ – 46. హైదరాబాద్ నోట్ బుక్ – 48. ప్రశ్నావళి–49.




### అట్టమీద బొమ్మ

26.5.78 మా అభిమాన ఆంధ్ర సచిత్ర వార పత్రిక ముఖచిత్రం (సోమా ఆనంద్) మనోహరంగా ఉండి మా (మీ) పత్రికకు ఎంతో అందాన్ని చేకూర్చింది. ప్రతివారం మా మనసులను రంజింప చేస్తున్న 'ఇలా ఎందుకు జరిగింది?' సీరియల్ ఈవారం నుంచి రసవత్తరంగా సాగింది. "వనితాలోకం" చాల ఇంటరెస్టుగా వుంటుంది. కట్ కట్‌ల రుచిగాయ్యాలు. పెళ్ళిళ్ళ సీజన్ ఈ కార్టూనలను పదే పదే చదువుకొని తెగ నవ్వుకున్నాము. "వయసు రహస్యం" కథ మాకు నచ్చింది.

న్యాయపతి రమేష్‌బాబు. విజయప్రియ. శ్రీలేఖ
పుష్పలత, సంధ్యాకుమారి. సవిత.
(హైదరాబాద్)

### ఈనాటి వనితాలోకం

19.5.78వ తారీఖు జయప్రద ముఖచిత్రంతో ఉన్న ఆంధ్రపత్రిక ఈనాటి వనితాలోకం శీర్షికన శ్రీమతి నందనవనం జయలక్ష్మిగారి "మగవారి వ్యసనాలు" వ్యాసం చదివాము. చాలా బాగుంది. కానీ...ఎక్కడో మహాత్ముల వారసులు తప్ప మద్యాన్ని రుచిచూడని మగవాళ్ళు ఈరోజులలో ఉండరని వ్రాసారు... మద్యం త్రాగక పోవడానికి మహాత్ముల వారసులే కానక్కరలేదు. సామాన్యులలో కూడా అలాంటి వారున్నారు. జయలక్ష్మిగారికి ఈ విషయం తెలిసేవుంటుంది. ఈనాటి వనితాలోకంలో సమస్యలకు బాధ్యులుగా మగవారినే చేసేస్తున్నారు. ఎంతవరకు వారు బాధ్యులో ఆలోచించటంలేదు. ఆడపిల్లల్ని మగపిల్లలు ఏడిపిస్తే. ఆడపిల్ల ప్రవర్తనలో ఏదైనా లోపముందేమో తెలుసుకోకుండానే మగజాతిని నిందించటం న్యాయమేనా ?

పి.వి.ఆర్. దివాకర్ (అమలాపురం 533 201)

### కథలు

"రామకృష్ణులు" ముఖచిత్రంగా వెలువడిన మీ (మా) ఆంధ్రపత్రిక (2.6.78 సంచిక) నన్నెంతో ఆకర్షించింది. కారణం ?:– 'పాల నురగలాంటి తెల్లని పేపరు మీదరంగు రంగుల బొమ్మలు పాఠకుల్ని విశేషంగా ఆకర్షించడమే. కానీ లోపలిపేజీలలో 'సినిమ్యాప్ తప్ప' మిగతావి అదో రకం పేపర్ వాడడంవల్ల చదవడానికి ఇబ్బందిగా ఉంటోంది.

ఈ వారం కథలు అన్నీబావున్నాయి. సుస్మితా రమణమూర్తిగారి కథ 'సెలాఖరు' మంచి సందేశాత్మకంగా ఉంది.

—పరిగొండ రామకృష్ణ (విశాఖ–8)

* * *

26.5.78 నాటి ఆంధ్ర సచిత్ర వార పత్రిక ముఖచిత్రం హిందీ నటి సోమాఆనంద్ అత్యంత ఆకర్షణీయంగా ఉంది. యీ ముఖచిత్రం చూసిన కొద్దీ అలాగే చూడాలని పిస్తోంది. "వయసు రహస్యం" కథ చాలా బాగుంది. ఈరోజులలో మృణాళినిలాంటి అమ్మాయిలతో బాధపడే యువకులు చాలామంది ఉంటారు కాబట్టి ఈ కథ నిజమైన కథగా ఫీలయ్యాను. మరియు "వర్షం కురిసిన రాత్రి" సీరియల్ చాలాబాగుంది ఇద్దరు ప్రాణ స్నేహితుల మధ్య జరిగే ఘర్షణ చదువుతుంటే ఇంకా చదవాలనిస్తోంది. కాని త్వరగానే ఇంకా ఉంది అని కనబడడంతో సడన్ బ్రేక్ వేయవలసివచ్చింది. 'వయసు రహస్యం' రచించిన శ్రీ వేపగిరి రాంబాబుగార్కి మరియు ఉషారాణిగార్కి మా హృదయపూర్వక వందనములు. ప్రచురించిన మీకు మెనీ మెనీ థ్యాంక్స్.

మునేరొద్దీన్. యం.డి.ఎన్.జెడ్ ఎన్.
(వీణవంక)

(50వ పేజీ చూడండి)


పైవారమే!

** మోహనరూప **

మాదిరెడ్డి సులోచన

సీరియల్ ప్రారంభం!